




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 171 | మంగళవారం 3 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 171 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 3 TUESDAY MARCH 2026 PAGES : 8 Rs :2-00


## శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం.. అఫిడవిట్ దాఖలు చేయాలని దేవస్వమ్ బోర్డు నిర్ణయం

అమరావతి: శబరిమల ఆలయంలోకి మహిళలందరికీ ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పును ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టిన నేపథ్యంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు నిర్ణయించింది. శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడేందుకు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ఈ కీలక నిర్ణయం



తీసుకున్నది. ఆలయంలో దశాబ్దాలుగా కొనసాగుతోన్న సంప్రదాయాన్ని తాము సమర్థిస్తున్నామని, మహిళల ప్రవేశంపై అదే ఆచారం కొనసాగాలని బోర్డు తెలిపింది. మార్చి 14వ తేదీ లోగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించారు. మహిళల ప్రవేశానికి సంబంధించి పాత సంప్రదాయాన్నే కొనసాగించాలనే విషయంలో బోర్డులో ఎవరికీ భిన్నాభిప్రాయాలు లేవని బోర్డు సభ్యులు తెలిపారు. దేవాలయం పవిత్రతను, పురాతన సంప్రదాయాలను కాపాడటమే బోర్డు ప్రాథమిక బాధ్యత అన్నారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అఫిడవిట్ సమర్పిస్తామని వెల్లడించారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన



న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మన దేశ చిరకాల విధానమని ఆయన గుర్తుచేశారు. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం పాటించాలని కోరారు. ముఖ్యంగా పశ్చిమాసియా దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని మోదీ తెలిపారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, భారత పౌరుల క్షేమం కోసం ఆయా దేశాల ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

## ఖమేని మృతి.. అన్ని రాష్ట్రాలను హైఅలర్ట్ చేసిన కేంద్రం

న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, అమెరికా - ఇరాన్ మధ్య రేగిన యుద్ధ సెగలు ఇప్పుడు అంతర్జాతీయ సరిహద్దులు దాటి ఇండియాను కూడా తాకుతున్నాయి. ఇరాన్ అత్యున్నత ఆధ్యాత్మిక నేత అయతొల్లా అలీ ఖమేనీ మృతి నేపథ్యంలో భారత్ లో కూడా కొన్ని చోట్ల నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను హై అలర్ట్ చేసింది. ముఖ్యంగా ఇరాన్ అనుకూల రాడికల్ శక్తులు మతపరమైన ప్రార్థనా స్థలాలు లేదా బహిరంగ సభలను వేదికగా చేసుకుని రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలకు అత్యవసర లేఖలు పంపింది. మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తకుండా గూఢచారి విభాగాల మధ్య సమాచార మార్పిడిని వేగవంతం చేయాలని, సున్నితమైన ప్రాంతాల్లో నిఘా కట్టుదిట్టం చేయాలని ఆదేశించింది. ఖమేనీ మృతికి నిరసనగా ఇప్పటికే ఢిల్లీ, లక్నో, శ్రీనగర్ వంటి నగరాల్లో భారీ ఎత్తున నిరసన



ప్రదర్శనలు జరిగాయి. ఈ ఆందోళనలను అదునుగా తీసుకుని అరాచక శక్తులు హింసకు ప్రేరేపించే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే పశ్చిమాసియాలో మారుతున్న సమీకరణాలను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గత రాత్రి ఆయన నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రస్తుత యుద్ధ వాతావరణంపై లోతైన సమీక్ష నిర్వహించారు.

## తిరుపతిలో వాకర్స్ రాస్తారోకో .. భక్తులకు తీవ్ర ఇబ్బందులు

తిరుపతి: నగరంలోని అలిపిరి మార్గంలో ఈరోజు ఉదయం వాకర్లు ఆందోళనకు దిగారు. కపిలతీర్థం నుంచి అలిపిరి వెళ్లే ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో తిరుమల వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అలిపిరి సమీపంలోని దివ్యారామంలో ఉన్న నగరవనంలో వాకింగ్ చేసేందుకు నెలకి రూ.100 ప్రవేశ రుసుము చెల్లించాలని అటవీశాఖ అధికారులు కొత్త నిబంధన విధించారు. ఈరోజు ఉదయం రుసుము చెల్లించని వారిని అధికారులు లోపలికి అనుమతించలేదు. దీంతో ఆగ్రహానికి గురైన వాకర్లు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. డీఎఫ్ఓకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## 600 మందికిపైగా మృతి..?

న్యూఢిల్లీ : ఇరాన్ పై ఇజ్రాయెల్- అమెరికా సంయుక్తంగా దాడులు నిర్వహిస్తోంది. ఇరాన్ పై వరుసగా మూడోరోజు దాడులు కొనసాగుతున్నాయి. ప్రాథమిక అంచనా ప్రకారం ఇరాన్ లో 555 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే ఇజ్రాయెల్ లో 10 మంది మృతి చెందారు. గల్ఫ్ దేశాల్లో ముగ్గురు అమెరికన్ సైనికులు మృతి చెందారు. ఇక ఇరాన్ సైతం ఇజ్రాయెల్, అలాగే మిడిల్ ఈస్ట్ దేశాల్లోని మిలిటరీ బేస్ లపై క్షిపణుల వర్షం కురిపిస్తోంది. ఇరాన్ లోని 31 ప్రావిన్స్ లో 24 ప్రావిన్స్ లపై 1200 వరకు క్షిపణులు, డ్రోన్ లతో దాడులకు పాల్పడినట్లు ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. మరోవైపు మిడిల్ ఈస్ట్ లోని 27 అమెరికన్ బేస్ లపై దాడులు చేసినట్లు ఇరాన్ కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్(×=+జ) స్పష్టం చేసింది. ఇప్పటివరకూ 9 దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడింది. వీటిలో బహ్రెయిన్, ఇరాక్, జోర్డాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ ఉన్నాయి. ఇక సిప్రస్ దేశంలోని యూకే మిలిటరీ బేస్ రన్ వే ఇరాన్ కు చెందిన డ్రోన్ దాడిలో ధ్వంసం అయినట్లు సమాచారం. ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడుల్లో సోమవారం మార్చి 2 నాటికి ఇరాన్ లో 555 మంది మృతి చెందారు. వందలాది మంది గాయపడ్డారు. లెబనాన్ లో 13 మంది మృతి చెందారు. 149 మంది గాయపడ్డారు. ఇరాక్ లో ఒకరు మృతి చెందగా.. 5 గురు గాయపడ్డారు. ఇజ్రాయెల్ లో 10 మంది గాయపడ్డారు. కువైట్ లో ఒకరు మృతి చెందగా 32 మంది గాయపడ్డారు. బహ్రెయిన్ లో ఒకరు మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు. ఖతార్ లో 16 మంది గాయపడ్డారు. యూఏఈలో ముగ్గురు మృతి చెందగా 58 మంది గాయపడ్డారు. ఇక ఒమన్ లో ఐదుగురు గాయపడ్డారు. అలాగే అమెరికాకు చెందిన సర్వీస్ మెంబర్స్ ముగ్గురు మృతి చెందారు. ఐదుగురు గాయపడ్డారు. ఇక ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. ఒకదానిపై మరొకటి క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసుకున్నాయి. అయితే ఇరాన్ పై జరిపిన దాడుల్లో సుప్రీ లీడర్ ఖమేనీ మృతి చెందారు. ఈ విషయాన్ని ఇరాన్ మీడియా ధృవీకరించింది. అంతేకాక ఈ దాడుల్లో ఖమేనీ కుమార్తె, మనవడు, కోడలు, అల్లుడు మరణించినట్లు వెల్లడించింది. అయితే ప్రతీకార దాడులను ఇరాన్ ముమ్మరం చేస్తోంది.

## ఇరాన్‌పై యుద్ధం... ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం

న్యూఢిల్లీ :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సంచలన నిర్ణయంతో మధ్యప్రాచ్యం ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్‌లో పాలన మార్పు లక్ష్యంగా ఆ దేశంపై భారీ సైనిక దాడులకు ట్రంప్ ఆదేశించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ సహా పలువురు ఉన్నతాధికారులు మరణించారు. ఈ పరిణామంతో ఆగ్రహించిన ఇరాన్ తక్షణమే ప్రతీకార దాడులకు దిగడంతో మధ్యప్రాచ్యంలో పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ దాడుల్లో ఇప్పటికే ముగ్గురు అమెరికా సైనికులు మరణించినట్లు సమాచారం. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అయితే, ఈ దాడుల కోసం అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్ అనుమతి తీసుకోకపోవడం అమెరికాలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. డెమోక్రాట్లతో పాటు సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు కూడా ట్రంప్ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని, చట్టవిరుద్ధ యుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. "ఇది అమెరికా కాంగ్రెస్‌పై జరిగిన దాడి. ఎలాంటి తక్షణ ముప్పు లేనప్పుడు అధ్యక్షుడు చట్టవిరుద్ధంగా యుద్ధం ప్రకటించారు. గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ కాంగ్రెస్‌తో సంప్రదించే నిర్ణయం తీసుకున్నారు" అని కాలిఫోర్నియా డెమోక్రాట్ ప్రతినిధి రో ఖన్నా తీవ్రంగా విమర్శించారు. కెంటకీ రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాసీ, సెనేటర్ రాండ్ పాల్ వంటి వారు కూడా ఈ యుద్ధానికి వ్యతిరేకంగా గళం విప్పారు. యుద్ధం ప్రకటించే అధికారం కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, ఇది 'అమెరికా ఫస్ట్' విధానం కాదని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యకు వ్యతిరేకంగా ఓటింగ్ జరపాలని, ఇందుకోసం కాంగ్రెస్‌ను తక్షణమే సమావేశపరచాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వారం మధ్యలో దీనిపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. అయితే, స్పీకర్ మైక్ జాన్సన్, సెనేట్ మెజారిటీ లీడర్ జాన్ థూన్ వంటి రిపబ్లికన్ అగ్ర నాయకులు ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించారు. అధ్యక్షుడికి రాజ్యాంగబద్ధంగా ఈ అధికారం ఉందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ తన ప్రతీకార దాడులను ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై విస్తరిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం: కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం పేదల ఇళ్లను కూల్చివేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ సాకుతో సామాన్యుల ఇళ్లను కూలిస్తే, తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే సాకుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేయడం గాంధీ సిద్ధాంతాలకే విరుద్ధమని మండిపడ్డారు. గతంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీల కూల్చివేత విషయంలో విద్యార్థుల పరీక్షలను సాకుగా చూపిన ప్రభుత్వం... ఇప్పుడు ఖమ్మంలో



కూల్చివేతలు చేస్తున్నప్పుడు ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఒవైసీని ప్రసన్నం చేసుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని బండి సంజయ్ ఆరోపించారు. హిందువులను జైల్లో వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, దీనికి ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు బయట తిరగలేరని, ఇప్పటికే ఆ పార్టీలో అంతర్యుద్ధం మొదలైందని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ... ఆయన కేవలం 'మూటల' కోసమే రాష్ట్రానికి వచ్చారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలేసి, ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని, అవసరమైతే బుల్డోజర్లతోనే సమాధానం చెబుతామని బండి సంజయ్ అన్నారు.

## 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తాను 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిల తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తానని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పైరవీలు చేయలేదని తెలిపారు. తన మీద అనేక కేసులు పెట్టారని, కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కూడా అదేనని అన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, రాహుల్ గాంధీ అనేక సమస్యలపై పోరాటం చేశారని



ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.

ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమకి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

# ఈనెల 4న పీసీసీ చీఫ్ షర్మిల జిల్లా పర్యటన

### పర్చూరు, చీరాలలో ఉపాధి పథకంపై రచ్చబండ : విలేకరుల సమావేశంలో పర్యటన వివరాలను వెల్లడించిన కాంగ్రెస్ పార్టీనేతలు

రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 02:
ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 4వ తేదీ బుధవారం బాపట్ల జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షులు చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆదేశాలతో సోమవారం వేటపాలెం మండలం కొత్తపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పీసీసీ చీఫ్ షర్మిల పర్యటన వివరాలను మీడియాకు వెల్లడించారు.ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 4 వ తేదీ బుధవారం పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి చీరాల నియోజకవర్గంలోని వేటపాలెం మండలం కొత్త పేట గ్రామంలో నిర్వహించే రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారని స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటారన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు నుంచి మహాత్మగాంధీ పేరు తొలగించి, పథకం పేరు మార్చిన వైనాన్ని ఆమె ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందన్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులతో సమావేశమై పార్టీని బలోపేతం చేయడంపై చర్చించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మార్పు గ్రెగొరి ,ఏపీసీసీ మెంబర్ సయ్యద్ అల్లిం బాబు, కొత్తపేట మాజీ సర్పంచ్



చుండూరి వాసు ,మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు ,షేక్ రెహామాన్ ,మిరియాల శ్రీనివాస్, దేవరపల్లి బాబురావు ,ఆంఛ్ మాజీ డెరెక్టర్ కనపర్తి బజ్జిబాబు ,మేరిగ ఇస్సాక్, మేరిగ రమేష్ ,పులి శంకర్ తదితరాలు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 2: రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశించారు. సోమవారం బాపట్లలోని తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, డ్రైనేజీ, గ్రామీణ నీటి సరఫరా (=ఔొ) శాఖల అధికారులతో ఆయన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రధానంగా అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. బాపట్ల నియోజకవర్గంలోని ఇరిగేషన్ కెనాల్స్ మరియు డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, పూడికను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. సాగునీరు చివరి భూములకు అందేలా



చూడటంతో పాటు, వర్షాకాలంలో ముంపు సమస్య తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడటం మన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలు (ౡఔొ) సక్రమంగా పనిచేసేలా చూడాలి. నీటి నిల్వ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. పైపులైన్ల లీకేజీలను తక్షణమే అరికట్టాలి. బోర్ల మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి, చెరువులకు నీటిని నింపే ప్రక్రియను ముందస్తుగానే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్ డబ్ల్యు ఎస్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ఇంజనీర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది నాటికి గృహనిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయాలి

### పల్లెపండుగ పనులు వేగవంతం చేసి గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 2:
జిల్లాలో గృహనిర్మాణ పనులను వేగవంతం చేసి ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని న్యూ వీసీ హాల్‌లో హౌసింగ్ మరియు పల్లెపండుగ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ప్రతి లబ్ధిదారునికి సమయానికి గృహం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఫీల్డ్ స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అవసరమైన నిర్మాణ సామగ్రి సరఫరా, సాంకేతిక మార్గదర్శకాలు సమయానికి అందేలా చూడాలని ఆదేశించారు. అలాగే పల్లెపండుగ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి దిశగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజిఎస్) నిధుల ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయడం, చెరువులు--కాలువల శుభ్రత, మట్టి మరియు నీటి సంరక్షణ, వృక్షారోపణ, గ్రామ రహదారుల మెరుగుదల, తాగునీటి వనరుల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పల్లెపండుగ సందర్భంగా గ్రామాలను స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా సమగ్ర చర్యలు తీసుకోవాలని, గ్రామస్థుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**వి.బి.జి రామ్ చట్టం పోస్టర్ ఆవిష్కరణ**

"జన్ సంవాద్" ప్రచార కార్యక్రమాల భాగంగా వి.బి.జి రామ్ చట్టం-2025కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆవిష్కరించారు. వికసిత్ భారత్--2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతిపాదితమైన ఈ చట్టం ఉద్దేశాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేలా జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. 26-02-2026 నుండి 24-03-2026 వరకు "జన్ సంవాద్" పేరుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలు చురుకుగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకటేశ్వరావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, అన్ని మండలాల ఎంపీడీవోలు , హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలి


రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 02: పాఠశాలలు, కళాశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. పాఠశాలలో కళాశాలల నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించాలని కలెక్టర్ చెప్పారు. పదో తరగతి, మిగిలిన తరగతుల విద్యార్థుల పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలన్నారు. విద్యార్థుల ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. వేటపాలెం మండలంలో విద్యార్థుల హాజరు 87 శాతం ఉండడంపై ఆరా తీశారు. గైర్హాజరు ఉంటే డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఉన్నందున, పిల్లలందరూ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల హాజరు నూరు శాతం ఉండాలని, చెరుకుపల్లి మండలంలో ఉపాధ్యాయుల హాజరు 84 శాతం ఉండడం ఏమిటని ప్రశ్నించారు. మధ్యాహ్నం భోజన పథకం అమలులో చుండూరు మండలం 93 శాతమే ఉండడం ఏమిటని నిలదీశారు. విద్యార్థులకు ఐరన్ మాత్రలు



పంపిణీలో ఇంకొల్లు మండలం చాలా తక్కువగా ఉండడంపై ప్రశ్నించారు. మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలను సచివాలయాల ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు విధిగా పరిశీలన చేయాలన్నారు. చిన్నగంజాం మండలంలో పరిశీలనలు 70 శాతమే ఉంటే అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంపీడీవోలు పర్యవేక్షణ చేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్లు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 50 మంది డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. వాటిని తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. మరి కొంతమంది ఉన్నట్లు ఫిర్యాదుల నేపథ్యంలో ఎంపీడీవోలు స్పష్టమైన నివేదిక పంపాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రక్రియ కొల్లూరులో 87.50 శాతం అందగా చీరాల, మార్టూరు, పిట్టలవానిపాలెం, పర్చూరు, ఇంకొల్లు మండలాలలోనూ ఇదే పరిస్థితి కొనసాగడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇకేవైసి పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. 500 మంది సర్వేలు ప్రారంభించకపోవడంపై నిలదీశారు. సచివాలయాల సిబ్బంది సక్రమంగా పనిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో శ్రీనివాస్ సింగ్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్ సచివాలయాల జిల్లా ఇన్చార్జి విజయలక్ష్మి, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ పి.యశ్వంత్, ఎంపీడీవోలు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# బాపట్ల జిల్లాలో ఓపెన్ స్కూల్ ఇంటర్ ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతం



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 02: ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటి (ఏపిఓఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ పరీక్ష బాపట్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొత్తం 9 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తయ్యాయి.జిల్లాలో నమోదు అయిన 1779 మంది విద్యార్థులలో 1572 మంది పరీక్షకు హాజరై 88.36 శాతం హాజరు నమోదైంది. పరీక్షల నిర్వహణలో కేంద్రాల వద్ద పర్యవేక్షణ కట్టుదిట్టంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు.పరీక్షా నియమావళి ఉల్లంఘించిన ఐదుగురు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, వెదుళ్ళపల్లి - 1, మున్సిపల్ హై స్కూల్, బాపట్ల - 1, ఏవివి హై స్కూల్, బాపట్ల - 2, భాష్యం హై స్కూల్, బాపట్ల - 1 మంది విద్యార్థులు ఈ కేసుల్లో ఉన్నారు.మొత్తం పరీక్షా ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. రాబోయే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు మరియు ఏదైనా ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు.

# మోటుపల్లి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్‌కు వివరణ




రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 02: బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న జన వారధి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి మోటుపల్లి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి కలెక్టర్ వినోద్ కుమార్‌కు మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ సెక్రటరీ రొండా దశరథ రామిరెడ్డి సోమవారం పీజీఆర్ఎస్‌లో వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ కు తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ, దేవాలయాలకు సంబంధించిన భూములను పరిరక్షించాలని, అక్కడ ఉన్న ప్రభుత్వ భూముల్లో బయో డైవర్సిటీ పార్కులు ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే హైదరాబాద్ స్టేట్ మ్యూజియంలో ఉన్న కంచు పంచలోహ విగ్రహాలను సత్వరమే మోటుపల్లి తీసుకువచ్చి మంచి మ్యూజియం ఏర్పాటు చేసి టూరిజానికి అనుకూలంగా అభివృద్ధి చేయాలని, స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను తద్వారా కల్పించాలని కోరడం జరిగింది.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 02: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేటపాలెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గర్ల్స్ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థినులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. వేటపాలెం ఎస్సై పి. జనార్ధన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డీజీపీ, బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళల సాధికారత, భద్రత, సమాజంలో వారి పాత్రపై విద్యార్థినులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, స్థానిక పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్ గోవా తరహాలో అభివృద్ధి

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 02: సూర్యలంక బీచ్ ను గోవా తరహాలో అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. పర్యాటక రంగం వృద్ధికి నూతన విధానాలతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. ఇటీవల గోవా పర్యటన గొప్ప అనుభవాలు, అనుభూతిని మిగిల్చాయన్నారు. ఇప్పటికే 35 పేజీలతో ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామన్నారు. రెండు రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదిస్తామన్నారు. గోవా చిన్న రాష్ట్రం అయినప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకుందన్నారు. ఆ రాష్ట్రంలో ఉన్నంత జనాభా మన జిల్లాలో ఉందన్నారు. మంచి ప్రణాళికతో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించడం ద్వారా బ్లూ ఫ్లాగ్ బీచ్ గా ప్రాచుర్యం పొందిందన్నారు. పోలీసుల భద్రత, రవాణాశాఖ ద్వారా ప్రజల రవాణాకు వాహనాల సౌకర్యం, ప్రతినెల పెద్ద ఎత్తున సంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వంటివి అక్కడ జరుగుతాయన్నారు. అదే తరహాలో బాపట్లలోని బీచ్ లు అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమవుతుందన్నారు. అధికారులతో గోవా పర్యటించి, అధ్యయనం చేయడం నూతన అనుభవాలను నేర్పాయన్నారు. ఇలాంటి పర్యటనలు, అధ్యయనాలు అధికారులకు ఉండాలన్నారు. అధికారులు సమగ్ర ప్రణాళిక, పట్టుదలతో ముందుకు వెళ్తే ఏదైనా సాధించగలరన్నారు.ఆర్మీ ఫ్లాగ్ డే సందర్భంగా అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు డి ఆర్ డి ఏ ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. డ్వాక్రా మహిళలంతా కలిసి రూ.10.54 లక్షలు విరాళాలు ఇవ్వడం చాలా సంతోషదాయకం అన్నారు. చెక్కు రూపంలో ఆ నగదును సైనిక సంక్షేమ శాఖకు కలెక్టర్ అందజేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సిద్ధపడుతున్న




వేటపాలెం మండలానికి చెందిన ఎస్సీ అభ్యర్థి ప్రొద్దుటూరు దినకర్ కు పి ఎం ఎ జే ఎ వై పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిజిటల్ ట్యాబ్ ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అంతర్జాతీయ వినికిడి దినోత్సవంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. వైద్య పరీక్షలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డి ఆర్ డి ఏ బి.సింగయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారిని గుణశీల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వహణ అధికారి జివిన్ నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 02:
చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి చీరాల రోటరీ సామాజిక భవనం నందు రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్ వి. రాంప్రసాద్ చేతుల మీదుగా ముగ్గురికి రూ. 8,000 విలువగల నిత్యావసర వస్తువులు, బి. హేమంత్ కుమార్ ఆర్థిక సహకారంతో కొమ్ము యామిని అనే విద్యార్థిని చదువు నిమిత్తం రూ. 12,000 అందజేశారు. గవర్నర్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని పేద ప్రజలకు సేవచేయడమే రోటరీ ధ్యేయమని, చీరాల రోటరీ క్లబ్ 73 సంవత్సరముల నుండి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనుచున్నదని యింకా కొత్త సభ్యులను చేర్చుకోవాలని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ అంతర్జాతీయంగా పోలియో నిర్మూలన కార్యక్రమంనకు రూ. 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ మినహా, ప్రపంచం నుండి పారదోలిన ఘనత ఒక్క రోటరీ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, సెక్రెటరీ తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, పుల్లయ్యనాయుడు, డా. బాబూరావు, సుభాషిణి, గుర్రం రాఘవరావు, ప్రసాద్, డా. నాగేశ్వరరావు, వీరాంజనేయులు, వెంకటేశ్వరరావు, ఇన్నర్ వీల్ క్లబ్, రోటరాక్ట్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్పీకి సమస్యలు విన్నవించుకున్న 37 మంది అర్జీదారులు

## బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 02: బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వహించబడింది. వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన 37 మంది అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సాధకబాధకా లను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ సాంకేతికతను జోడించి, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అర్జీదారులు తన ముందే ఉండగా, సంబంధిత పోలీస్ స్టేషన్




అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, చట్ట పరిధిలో సత్వరమే బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకూడదని, ప్రతి ఫిర్యాదుపై నిర్ణీత కాలపరిమితిలో సమగ్ర విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. బాధితులు అందజేసిన అర్జీలలో అత్యధికంగా భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలు, కుటుంబ కలహాలు వంటి సమస్యలే ఉన్నాయని తెలిపారు. పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. అర్జీలు పదేపదే పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. బాధితుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి అలసత్వాన్ని సహించబోమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి.ప్రభాకర్, వర్చువల్ విధానంలో సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బాపట్లలో జనసేన 'ఉద్యమి' సభ్యత్వ నమోదు సందడి

## పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై భారీగా చేరికలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 02: బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పట్టణంలోని జీబీసీ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి బాపట్ల పట్టణ ప్రజలు విరివిగా ఉద్యమి సభ్యత్వం తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు & బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, జనసేన పార్టీ నాయకురాలు గోపాలం లక్ష్మీకళ, ఊస మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, కాపు సేవా సంఘ అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, బాపట్ల పోలేరమ్మ తల్లి దేవస్థాన ముఖ్య కార్యదర్శి రాగం శివరాం ప్రసాద్, గోగన ఆదిశేషు, జిడుగు రాజేష్, సిగిరి శెట్టి సంజయ్ నాయుడు, గండూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్చూరులో రోడ్లకు మహర్దశ... రూ.5.40 కోట్లతో ఆర్ & బి పనులకు గ్రీన్ సిగ్నల్

రాయల్ జర్నలిజం (పర్చూరు) మార్చి 02: బాపట్ల జిల్లా పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి శుభారంభం లభించింది. దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా పలు ఆర్ & బి రోడ్ల అభివృద్ధికి మొత్తం రూ.5.40 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు జీఓ ఆర్టీ నం.115 విడుదల చేస్తూ రోడ్లు & భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.గత కొన్నేళ్లుగా పర్చూరు నియోజకవర్గంలోని అనేక రహదారులు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో గుంతలతో నిండిన రహదారులపై ప్రయాణం కష్టసాధ్యంగా మారడంతో రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, "ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించడం మా ప్రధాన లక్ష్యం. దెబ్బతిన్న రహదారులను దశలవారీగా పునరుద్ధరించి మెరుగైన ప్రమాణాలతో అభివృద్



# కమనీయం శివపార్వతుల కళ్యాణం

రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 02: ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా మండలంలోని రావూరిపేటలో గల శ్రీ కాశీవిశ్వనాధ స్వామివారి దేవస్థానంలో దేవస్థాన అభివృద్ధి కమిటీ సహకారంతో పురోహిత సార్వభౌమ చల్లా రామారావు అర్చక బృందం ఆధ్వర్యంలో శివపార్వతుల శాంతి కళ్యాణం సోమవారం కమనీయంగా జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని గుత్తి కృష్ణమోహన్, భానుమతి దంపతులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా వేటపాలెం లైబ్రరీరోడ్డులోని శ్రీ రామలింగ చౌడేశ్వరీ మందిరంలో యన్నం గురునాధం



ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామీ వారి 71 వ వార్షికోత్సవ తిరునాళ్ళు



రాయల్ జర్నలిజం (సింగరకొండ) మార్చి 1 : సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 71వ వార్షిక తిరునాళ్ల కు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అధికారులను ఆదేశించారు. సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 71వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ చుండూరి మురళిసుధాకర్, కార్యనిర్వహణ అధికారి ఎం తిమ్మా నాయుడు, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కు వేద పండితులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తిరునాళ్ల ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్షించి తిరునాళ్ళ కు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. క్యూ లైన్ ల ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులకు, ఆలయ నిర్వాహకులకు, పోలీసు అధికారులకు సూచించారు. అనంతరం గుండ్లకమ్మ పత్రిక సంపాదకులు సందిరెడ్డి కొండలరావు వెలువరించిన సింగరకొండ క్షేత్ర వైభవము పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, అధికారులు,కి దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారూ.

# ప్రధాన కార్యదర్శిగా బాధ్యతల స్వీకరణ : గుట్టపల్లి సాయి ప్రసాద్

రాయల్ జర్నలిజం ( దర్శి)మార్చి 2 : గుట్లపల్లి సాయి ప్రసాద్ - ఉమ్మడి ప్రకాశం జిల్లాకు గర్వకారణం. నాగులుప్పలపాడు మండలం, మట్టిగుం గ్రామానికి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి గుట్లపల్లి సాయి ప్రసాద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడం పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఐతీ. గొట్టిపాటి లక్ష్మీ గ్రామీణ నేపథ్యంలో పెరిగి, కృషి మరియు పట్టుదల, కట్టుబాటుతో రాష్ట్ర పరిపాలనలో అత్యున్నత స్థానాన్ని అధిరోహించడం నిజంగా అభినందనీయం. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన అధికారి ఈ కీలక బాధ్యతను చేపట్టడం మా జిల్లాకు అపార గౌరవం తీసుకువచ్చింది. పారదర్శకత, ప్రజాకేంద్రీకృత పరిపాలన, సేవాభావం ఆయన ప్రత్యేకతలు. ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, సుస్థిర ప్రగతికి సాయి ప్రసాద్ అనుభవం ఎంతో దోహదపడుతుందని విశ్వసిస్తున్నాను. ప్రజాసేవనే



ధ్యేయంగా తీసుకుని రాష్ట్రానికి మరింత మేలు చేకూర్చాలని, ఆయన పదవీకాలం రాష్ట్రానికి స్వర్ణయుగంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. యువతకు ఆదర్శంగా నిలుస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

# "ప్రజల వద్దకే పాలనా"



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) మార్చి 2 : ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుములమార్కాపురం జిల్లా, గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ " ఎమ్మెల్యే " ముత్తుముల అశోక్ రెడ్డి" "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ , పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కి తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో గ్రీవెన్స్ రెడ్రసల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు

# వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న అంతర జిల్లాల దొంగలు అరెస్ట్

## 24 లక్షల విలువ గల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న కర్లపాలెం ఎస్సై రవీంద్ర

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 02: ఒంటరిగా వెళుతున్న మహిళలనే లక్ష్యంగా చేసుకొని చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న దొంగలను బాపట్ల జిల్లా సిసిఎస్, కర్లపాలెం పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారి నుండి సుమారు 24 లక్షల విలువ గల చోరికి పాల్పడిన బంగారు ఆభరణాలు, బైక్ లను స్వాదినం చేసుకున్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అరెస్ట్ కు సంబందించిన వివరాలను వెల్లడించారు. గత ఏడాది అకోబర్ 10వ తేదిన కర్రి లక్ష్మి ప్రసన్న ముత్తయపాలెం లోని తన మహిలపోలీస్ విదులను ముగించుకొని స్కూటీ మీద కర్లపాలెంలోని అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా గల చీఎ-216 రోడ్డు వద్దకు వచ్చేసరికి ముద్దాయి తన బైక్ పై స్పీడ్ గా వచ్చి మేడలో ఉన్నటువంటి బంగారపు తాడు లాక్కొని బుద్దాం వైపు పారిపోయాడు. అంతటా కర్లపాలెం పోలీస్ స్టేషన్ నందు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్లపాలెం ఎస్సై రవీంద్ర కేసు నమోదు చేశారు.బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటన పై జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ బాపట్ల డిఎస్పి పి.జగదీశ్ నాయక్ అధ్వర్యంలో బాపట్ల రూరల్ సిఐ హరికృష్ణ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమయ్యల సారధ్యంలో కర్లపాలెం ఎస్.ఐ ఎస్.రవీంద్ర, సిసిఎస్ ఎస్.ఐ బాబురావు కర్లపాలెం స్టేషన్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసారు. వీరు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న ముద్దాయిల ఆచూకీ కోసం గాలింపు నిర్వహించి, సిసి టివి ఫుటేజ్ ల ఆధారంగా ముద్దాయిలను గుర్తించి, సాంకేతికత ఆదరంగా నిందితుల ఆచూకి కనుగొని ఆదివారము సాయంత్రం 4.00 గంటల సమయంలో రాబడిన సమాచారం మేరకు కర్లపాలెం మండలం, నల్లమోతువారిపాలెం శివారులలో గల చీఎ-216 రోడ్డు ప్రక్కన గల హనీ టీ



స్టాల్ వద్ద ఇద్దరు ముద్దాయిలను కర్లపాలెం ఎస్.ఐ ఎస్. రవీంద్ర, వారి సిబ్బంది సహకారంతో చాకచక్యంగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి వారి వద్ద నుండి బంగారు ఆభరణాలతో పాటు నేరానికి ఉపయోగించిన బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు లో ముద్దాయిలుఅయిన పట్నాల వెంకట దుర్గాప్రభు, షేక్ రాజ ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు వారికి రిమాండ్ విధించింది. చైన్ స్నాచర్లను పట్టుకొనడంలో ఉత్తమ ప్రతిభ చూపించిన బాపట్ల డిఎస్పి పి.జగిష్ నాయక్, బాపట్ల రూరల్ సిఐ బి.హరిక్రిష్ణ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి.ప్రేమయ్య, ఎస్.ఐ బాబురావు, కర్లపాలెం ఎస్.ఐ ఎస్.రవీంద్ర, కానిస్టేబుల్ వి.శివ శంకర్, ఐటి కోర్ కానిస్టేబుల్ లు యు.రాజేష్, కె.రాము, కర్లపాలెం హోంగార్డ్ ఎం.రమేష్ లను ఎస్పి ప్రత్యేకంగా అబినందించి, క్యాష్ రివార్డ్ ను అందించారు.

# ఘనంగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 02: బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు మండలంలోని బదిరుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు కేక్ పంపిణీ చేసి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బోగిరి పృధ్వీరాజ్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లా అభివృద్ధిలో ఎంపీ కృష్ణ ప్రసాద్ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జిల్లాలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. టెక్నాలజీ రంగంలోనూ, ఉపాధి అవకాశాల సృష్టిలోనూ ఆయన మార్గదర్శకంగా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకుడు కృష్ణ ప్రసాద్ అని ఆయన పేర్కొన్నారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి సాదు నాగేశ్వరరావు మాట్లాడుతూ, బాపట్ల టూరిజం డెవలప్మెంట్, ఇరిగేషన్ ప్రాజెక్టులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసే దిశగా ఎంపీ కృషి చేస్తున్నారని తెలిపారు. బదిరుల పాఠశాల అభివృద్ధికి కూడా ఎంపీ శక్తివంచన లేకుండా సహకరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లాలోని ఏడు నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మిత్రపక్షాలు జనసేన, బీజేపీ నాయకులతో కలిసి జిల్లాను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా సీఎం సహాయ నిధి...43 మందికి రూ.20.73 లక్షల చెక్కుల పంపిణీ చేసిన వేగేశన నరేంద్ర వర్మ




బాపట్ల, మార్చి 02: ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) ఒక వరమని, ఆసుపత్రి ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 43 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ.20,73,963/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి లబ్ధిదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. "బాపట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్నదే మా సంకల్పం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తాం," అని తెలిపారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నిధులు నేరుగా లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. బాపట్ల మండలానికి చెందిన లబ్ధిదారులు:నరసాయపాలెం గ్రామానికి చెందిన జెట్టి శరత్, కాటంగారి హెదిత్య పాల్, తుపాటి సుజాత, కాటి రత్నం, చిమలదిన్నె రామకృష్ణ;స్టువార్ట్ పురం గ్రామానికి చెందిన పోలిశెట్టి శ్రీను, చెట్టుపల్లి యేసోబు;చెరువుజమ్మలపాలెం గ్రామానికి చెందిన మేట్ల సుధాకర్, చేజర్ల రాంబాబు;మూలపాలెం గ్రామానికి చెందిన బోలిమేర రాహుల్;ఆసోదివారి పాలెం గ్రామానికి చెందిన అసోది బాజి రెడ్డి;భర్తిపూడి గ్రామానికి చెందిన మనుప్రోలు స్వరూప;పూండ్ల గ్రామానికి చెందిన చెల్లి నాగేశ్వరరావు;దరివాద కొత్తపాలెం గ్రామానికి చెందిన మరుప్రోలు మౌలాలి రెడ్డి;గుడిపూడి గ్రామానికి చెందిన యంపరాల సుబ్బారావు, గరికపాటి శ్రీనివాసరావు;ముత్తయ్యపాలెం గ్రామానికి చెందిన కేసాని మాధవి;మరుప్రోలు వారి పాలెం గ్రామానికి చెందిన రావి కార్తికేయ రెడ్డి, పండబోయిన మల్లేశ్వరి;జమ్ములపాలెం గ్రామానికి చెందిన నుతలపాటి పూజిత;నందిరాజు తోట గ్రామానికి చెందిన కందుల శ్యామల;పిన్నిబోయిన వారి పాలెం గ్రామానికి చెందిన గవిని సోవమ్మ, ఎలిక పుణ్యవతి, పిన్నిబోయిన తిరుపతి వెంకయ్య, గుడూరి వేణుగోపాలరావు, గవిని కోటయ్య స్వామి;వెదుళ్ళపల్లి గ్రామానికి చెందిన గాంధికోట పాపమ్మ;కంకటపాలెం గ్రామానికి చెందిన నక్క పోతురాజు. బాపట్ల పట్టణానికి చెందిన లబ్ధిదారులు:విజయకృష్ణ థియేటర్ రోడ్ ప్రాంతానికి చెందిన రామగిరి సాయి కుమారి;జగన్నాధపురం ప్రాంతానికి చెందిన కీర్తి వెంకటేశ్వరరావు;ప్యాడిసోంపేట ప్రాంతానికి చెందిన ఉప్పాల వెంకటరామయ్య;బెతనీ కాలనీ ప్రాంతానికి చెందిన కొల్లం అరుణ్ కుమార్, సతి అనుష;భావరాజు తోట ప్రాంతానికి చెందిన యడాలి స్నేహ, పులివర్తి ప్రమీల;బెస్తపాలెం ప్రాంతానికి చెందిన తడి హరి సత్య కిరణ్;ఇమ్మాడిశెట్టి వారి పాలెం ప్రాంతానికి చెందిన ఇమ్మాడిశెట్టి కొండలు, ద్రాక్షారామ రమణి కృష్ణ;27వ వార్డు ప్రాంతానికి చెందిన దేవిరెడ్డి వెంకట వీరేంద్ర;చీలు రోడ్ ప్రాంతానికి చెందిన తడిబోయిన స్వరూప రాణి;ఉప్పరపాలెం ప్రాంతానికి చెందిన నర్రా రమాదేవి;తాలింఖాన ప్రాంతానికి చెందిన సంకటి విశ్వేశ్వర రావు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం, తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఏపీ ప్రభుత్వ స్కూల్ టీచర్లకు కొత్త రూల్స్.. అటెండెన్స్ నమోదుకు టైమింగ్స్ తప్పనిసరి, మిస్ అయ్యారో!

అమరావతి :ఏపీలో ప్రభుత్ టీచర్లకు అటెండెన్స్ విషయంలో కొత్తగా రూల్స్ వచ్చేశాయి. ఇకపై టీచర్లు అటెండెన్స్ విషయంలో టైమింగ్స్ పాటించాల్సిందే. ఇకపై ఆలస్యంగా వస్తే కుదరదు.. ఉదయం 9 గంటల తర్వాత వస్తే లేట్ ఇన్‌గా పరిగణిస్తారు. ఈ మేరకు టీచర్లు రూల్స్ పాటించాలని పాఠశాల విద్యాశాక తెలిపింది. ఈ మార్పుల్ని గమనించాలని సూచించారు. ఆ నిబంధనలకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ స్కూల్ టీచర్లకు ముఖ్యమైన గమనిక.. అటెండెన్స్ విషయంలో కొత్త రూల్ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.. అటెండెన్స్ నిబంధనల్ని మరింత కఠినతరం చేసింది. ప్రతి రోజూ ఉదయం 9 గంటలలోపే టీచర్లు స్కూళ్లకు రావాలని ఆదేశించారు. ఒకవేళ టీచర్లు కనుక పాఠశాలలకు ఉదయం 9 గంటల తరువాత వస్తే ఆలస్యం (లేట్ ఇన్)గా పరిగణిస్తామని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. అయితే టీచర్లకు గ్రేస్ పిరియడ్ (వెసులుబాటు సమయం) 10 నిమిషాల సమయం కూడా ఉంది. కాకపోతే నెలలో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ఉంటుంది.ఒకవేళ హాఫ్ డే లీవ్ (ఉదయం సెలవు పెట్టి మధ్యాహ్నం స్కూల్‌కు) పెట్టుకుని స్కూల్‌లకు వచ్చేవారు మధ్యాహ్నం ఒంటి గంట లోపు రావాలని సూచించారు. ఒకవేళ ఆ తర్వాత హాజరు నమోదు చేస్తే లేట్‌ఇన్‌గా పరిగణిస్తామని తెలిపారు. అదే ఉదయం స్కూల్‌కు హాజరై హాఫ్ డే లీవ్ (మధ్యాహ్నం సెలవు పెట్టినవారు) 12.30 గంటల కంటే ముందు ఔట్‌టైం పెట్టకూడదన్నారు. ముందే వెళితే త్వరగా వెళ్లిపోయినట్లుగా పరిగణిస్తారు. ప్రైమరీ స్కూల్స్‌లో (ప్రాథమిక పాఠశాలలు) టీచర్లు సాయంత్రం 3.30 గంటల కంటే ఒక నిమిషం ముందు ఔట్ టైం నమోదు చేస్తే ఏర్లీ ఔట్‌గా పరిగణిస్తారు. సబ్ ప్రైమరీ, హైస్కూల్స్ (ఉన్నత పాఠశాలల్లో) సాయంత్రం 4 గంటల కంటే ఒక్క నిమిషం ముందు ఔట్ టైం నమోదు చేసినా అది ఏర్లీ ఔట్‌గా పరిగణిస్తారు. టీచర్లు ఎవరైనా ఒకవేళ ఉదయం ఇన్‌టైం నమోదు చేసి.. సాయత్రం ఔట్ టైం నమోదు చేయకపోతే మరో రూల్ తీసుకొచ్చారు. అలాంటి టీచర్లు ఉదయం హాజరు నమోదు చేసిన వెంటనే స్కూల్ నుంచి వెళ్లిపోయినట్లుగా పరిగణిస్తారు. టీచర్లు ఈ మార్పుల్ని, కొత్త రూల్‌ను గమనించాలని పాఠశాల విద్యాశాఖ సూచించింది.ఏపీ ప్రభుత్వ టీచర్ల అటెండెన్స్ విషయంలో పాఠశాల విద్యాశాఖ ప్రకటన సరికాదని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అభిప్రాయపడింది. టీచర్ల అటెండెన్స్ విషయంలో నిమిషం ఆలస్యమైనా గైర్హాజరుగా పరిగణిస్తామనడం సరికాదు అన్నారు. 'గతంలో అమలులో ఉన్న 10 నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను యథాతథంగా అమలు చేయాలి. హాజరు నమోదు యాప్ సక్రమంగా పనిచేయని సందర్భాల్లో ఉపాధ్యాయుల్ని బాధ్యులుగా చేయడం సరికాదు. ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ భావనకు ఇలాంటి నిర్ణయాలు విరుద్ధం' అన్నారు. ఏపీ విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి అటెండెన్స్ విషయంలో ఏపీ పాఠశాల విద్యాశాఖ ఏ విధంగా ముందుకు వెళుతుంది అన్నది చూడాలి.

## పెండింగ్ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులకు గ్రీన్‌సిగ్నల్, కీలక ప్రకటన



అమరావతి : ఏపీ ప్రభుత్వం రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. పెండింగ్‌లో ఉన్న మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు లైన్ క్లియర్ చేశారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ కనెక్షన్లకు అనుమతి ఇవ్వనున్నారు. కొంతకాలంగా ఈ కనెక్షన్లు పెండింగ్‌లో పెట్టారు.. అయితే ఈ మొత్తాన్ని త్వరగా క్లియర్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు తీపికబురు చెప్పింది.. మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం నిరీక్షిస్తున్న రైతులకు ఊరట దక్కింది. ఈ నెలాఖరులోగా పెండింగ్‌లో ఉన్న ఈ 46,113 కనెక్షన్లకు అనుమతులివ్వాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 46,113మంది రైతులు మూడు డిస్కంల పరిధిలో కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేశారు. అయితే డిస్కంలు దగ్గర ఈ కొత్త కనెక్షన్లకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, ఇతర సామాగ్రి లేకపోవడంతో దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టారు. ఈ కొత్త కనెక్షన్లకు అవసరమైన ఆయా సామాగ్రి కోసం సుమారు రూ.250 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేశారు.గత ప్రభుత్వ హయాం నుంచి కూటమి ప్రభుత్వం వచ్చేసమయానికి దాదాపు 50వేల కొత్త విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ 50వేలు కూడా కలిపి డిస్కంలు దాదాపు 1.12 లక్షల కొత్త కనెక్షన్లు ఇచ్చాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 22.30 లక్షలకు చేరింది. 2025 జనవరి నుంచి డిస్కంల పరిధిలో అందిన దరఖాస్తులు ఇప్పటికి పెండింగ్‌లో ఉన్నాయి. వాస్తవానికి రైతుల నుంచి దరఖాస్తు వచ్చిన రోజు నుంచి రెండు నెలల్లో కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఏఈల కొరత కూడా ఇబ్బందిగా మారింది. డిస్కంల దగ్గర పెండింగ్ కనెక్షన్లకు 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు కనీసం మరో 10వేల వరకు అవసరం అని చెబుతున్నారు. అయితే ఈపీడీసీఎల్‌లో 7,382, సీపీడీసీఎల్‌లో 266, ఎస్పీడీసీఎల్‌లో 88 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రమే ఉన్నాయి అంటున్నారు.రెండు నెలల్లో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను అందుబాటులోకి తేవాలని డిస్కంలను ఆదేశించామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. డిస్కంల దగ్గర అవసరమైన సామాగ్రిని విద్యుత్ సంస్థలు సమకూర్చుకుంటున్నాయి అన్నారు. ఈ మేరకు అవసరమైన సామాగ్రిని ముందుగా వాటికి అంచనాలు తయారుచేసి, మంజూరుకు సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.:

## సనత్‌నగర్ టిమ్స్‌లో 'న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్'..

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. 1000 పడకల సామర్థ్యంతో ఈ హాస్పిటల్ నిర్మిస్తుండగా.. ఉగాది నాటికి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక టిమ్స్‌లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. పేషెంట్లకు సత్వర వైద్యం అందించేందుకు న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్‌కు ఏర్పాటు చేస్తున్నారు. ఓ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఇటువంటి టెక్నాలజీ తీసుకురావటం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి. తెలంగాణలోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో హైదరాబాద్ సనత్‌నగర్‌లో ప్రభుత్వం తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ు×మీూ) హాస్పిటల్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ హాస్పిటల్ ప్రారంభానికి ఇటీవల ముహూర్తం కూడా ఖరారు చేశారు. ఉగాది పండుగ రోజున అంటే మార్చి 19న ఈ ప్రతిష్టాత్మక 1000 పడకల ఆసుపత్రిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది.ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఇక టిమ్స్ హాస్పిటల్ అందుబాటులోకి వస్తే తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ తరహా సాంకేతికతను ప్రవేశపెట్టడం రాష్ట్రంలోనే ఇదే తొలిసారిసాధారణంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో కనిపించే ఈ విధానంలో గాలి పీడనం ద్వారా పనిచేసే పైప్‌లైన్ నెట్‌వర్క్ ఉంటుంది. దీని ద్వారా బ్లడ్ శాంపిల్స్ లేదా ఇతర మెడికల్ శాంపిల్స్‌ను హాస్పిటల్‌లోని ఒక విభాగం నుంచి మరొక విభాగానికి సెకన్ల వ్యవధిలో చేరవేయవచ్చు. అత్యవసర సమయాల్లో సిబ్బంది స్వయంగా ల్యాబ్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నిర్దేశిత స్టేషన్లలో శాంపిల్స్ ఉంచితే అవి నేరుగా ల్యాబ్‌కు చేరుకుంటాయి. ల్యాబ్ టెక్నీషియన్లు వెంటనే టెస్టులు నిర్వహించి, డిజిటల్ రూపంలో రిపోర్టులను క్షణాల వ్యవధిలోనే డాక్టర్లకు పంపుతారు. దీనివల్ల రోగుల నిరీక్షణ సమయం గణనీయంగా తగ్గుతుంది.ముఖ్యంగా యాక్సిడెంట్లు, గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో లేదా ఆపరేషన్ థియేటర్లలో రోగికి రక్తం ఎక్కించాల్సి వచ్చినప్పుడు ఈ వ్యవస్థ ప్రాణదాతగా మారుతుంది. తక్కువ సమయంలోనే క్లినికల్ నిర్ణయాలు తీసుకునేందుకు ఇది డాక్టర్లకు తోడ్పడుతుందని టిమ్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మహబూబ్ ఖాన్ వెల్లడించారు. ప్రభుత్వ వైద్య సేవలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని రూపొందించినట్లు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఏ నరేంద్ర తెలిపారు. న్యుమాటిక్ ట్యూబ్ సిస్టమ్‌తో పాటు, ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉండేందుకు ప్రత్యేకమైన 'డర్టీ కారిడార్స్' వంటి నూతన డిజైన్లను ఈ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్ టిమ్స్ అందుబాటులోకి వస్తే సామాన్యులకు అత్యున్నత స్థాయి సాంకేతిక వైద్య సేవలు వేగంగా అందనున్నాయని అన్నారు.

## వై సీ పి నుండి టి డి పి లోకి 25 కుటుంబాల చేరిక...

రాయల్ జర్నలిజం (రాచర్ల) మార్చి 2 :
రాచర్ల మండలంలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరికలులిఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో 25 కుటుంబాల చేరికమార్కాపురం జిల్లా రాచర్ల మండలం జెన్నివారి పుల్లల చెరువు గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, పేదలకు అందించే పథకాలకు నియోజకవర్గం లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామాలకు చేస్తున్న అభివృద్ధి ని తెలుసుకొని గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల తిరుపాల్, రంగస్వామి గుండం దేవస్థానం చైర్మన్ సిద్ధం నరసింహులు, ఆది నారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్ షేక్ ఖాసింబి మరియు పలువురు వార్డు సభ్యులు కలిసి మొత్తం 25 కుటుంబాలు్‌ా= కాంగ్రెస్ పార్టీ ను వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారి చేతుల మీదుగా వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, గ్రామాభివృద్దే లక్ష్యంగా టిడిపి పనిచేస్తుందని, పార్టీని బలోపేతం చేయడంలో కొత్తగా చేరిన కుటుంబాలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల విశ్వాసంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో గ్రామంలో పార్టీ మరింత బలపడుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ చేరికలతో రాచర్ల మండలంలో టిడిపి బలం మరింత పెరిగిందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి,1 వ వార్డు మెంబర్ షేక్ షర్మిల,3వ వార్డు మెంబర్ కర్ణసాని పూర్ణ , 4 వ వార్డు మెంబర్ బోయిల్లా రమాదేవి, షేక్ మౌలాలి, షేక్ ఖాజా మొహిద్దిన్, బిచ్చపోగు బాలరాజు, శ్రీకాంత్,దేవరాజు గట్టు రామక్రిష్ణ, బొర్రా చంటి, లక్ష్మయ్య, జి రామయ్య డి జాను పి మరియన్న కే బాలస్వామి బి.తామస్,జి .సభాస్తిన్ ,వై .ఆరోగ్య స్వామీ, సంకుల రంగస్వామి ,చెంచు. సవరం శ్రీను ,పి .అనంతరాజు, ఎం.



ప్రసాద్ ,జి .రాములు ,పి .రాజశేఖర్, ఈ. భాస్కర్ తదితరులు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు..



రాయల్ జర్నలిజం ( పైడిపల్లి) మార్చి 2 :
రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి పేర్కొన్నారు.సోమవారం జరుగుమల్లి మండలం, పైడిపాడు గ్రామంలో నిర్వహించిన మీభూమి - మీహక్కు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మారిటైమ్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రాజ ముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం ఈ పాసుపుస్తకాలు ముద్రించడం జరిగిందన్నారు. ఇ= కోడ్ సిస్టం పెట్టి,దాన్ని స్కాన్ చేస్తే పట్టాదారు పాసు పుస్తకం లబ్ధిదారుని వివరాలు, అదేవిధంగా భూమి యొక్క వారసులకు భూమి ఎక్కడ ఉందో తెలియకపోతే లొకేషన్ ఆధారంగా నేరుగా పొలం లోకి వెళ్ళేలా గొప్ప సిస్టంను తీసుకురావడం జరిగిందన్నారు. ఏర్పాటు చేశామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, సంక్షేమాన్ని, అబివృద్ధిని రెండు కళ్లు లాగ బావించి పని చేస్తోందని చెప్పారు.గత ప్రభుత్వంలో ప్రజల పట్టాదారు పాసు పుస్తకాల మీద ముఖ్యమంత్రి ఫోటో తో పాటు హద్దు రాళ్లపై కూడా తన ఫోటో ముద్రించుకొని ప్రజల సొమ్ము సుమారు 700 కోట్లు దుర్వినియోగం చేశారని మంత్రి అన్నారు. ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై మొదటి సంతకం చేసిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. గతంలో లాగ పాసుపుస్తకాల కోసం మండల ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పనిలేదని , గ్రామంలోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో గాని మన మిత్ర యాప్ లో గాని పెట్టుకోవచ్చని చెప్పారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాగంగా, రెవెన్యూ క్లినిక్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.రైతులకి సకాలంలో ఎరువులు,పురుగు మందులు అందిస్తున్నామన్నారు.వ్యవసాయానికి తోడ్పాటుగా మండలానికి రెండు డ్రోన్లు ఇస్తున్నామన్నారు. అవసరం అయితే వెలుగు, వ్యవసాయశాఖ ద్వారా అదనంగా డ్రోన్లు ఇస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వద్వేయమన్నారు.త్వరలో దివ్యాంగులకి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మంత్రి తెలిపారు.డిసెంబర్ 3 వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నాడు దివ్యాంగులకి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడానికి కేబినెట్ లో ఆమోదం చేశారన్నారు. ఈనాం భూముల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లో బాగంగా స్త్రీ శక్తి పథకం కింద మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ఎంత మంది ఉంటే అంత మందికి తల్లుల ఖాతాలలో 13 వేల రూపాయలు జమ,దీపం-2 ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు, వంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కులం,మతం , ప్రాంతం లేకుండా అర్హతే ప్రమాణంగా ప్రతి ఒక్కరికీ అబివృద్ధి ,సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కొండేపి నియోజకవర్గం కి 603పాసు పుస్తకాలు వచ్చాయన్నారు. మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన భూముల హక్కు పత్రాల మీద తన ఫోటోలు వేసుకుని కోట్ల రూపాయలు డబ్బులు వృథా చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి,అక్రమాలకు తావులేకుండా పరిపాలన సాగిస్తుందన్నారు. కొండపి నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ,మంత్రి గారు ఎంతో కష్టపడుతున్నామని చెప్పారు. మంత్రి గారు ప్రత్యేక చొరవతో సంగమేశ్వరం ప్రాజెక్టుకి 165 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చిన మంత్రి గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు . ఈ ప్రాజెక్టు రావటం ద్వారా 10 వేల ఎకరాలకు నీరు అందుతుందని ఇదొక చరిత్ర అన్నారు.60 కోట్ల తో పంచాయతీరాజ్, అర్‌డబి రోడ్లు వేశామన్నారు.కొండపి నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్ గా చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారన్నారు. పాకాల గ్రామంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో పాకాల బీచ్ తెలిసిందని ,ఈ బీచ్ ను పర్యాటక ప్రాంతం గా అబివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లక్ష్మీ ప్రసన్న,జరుగుమల్లి తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎం.పి.డి.ఓ రమణ మూర్తి ఆదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రైవేట్ స్కూల్స్‌లో ఫ్రీగా చదువుకోవచ్చు.. వెంటనే దరఖాస్తు చేస్కోండి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు తీపికబురు చెప్పింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు స్కూల్స్‌లో 25 శాతం కోటా సీట్ల ప్రవేశాలకు షెడ్యూల్ వచ్చేసింది. ఫిబ్రవరి 20 నుంచి ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ వెబ్‌సైట్, గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంఈవో ఆఫీసుల్లో దరఖాస్తులు సమర్పించవచ్చు. సందేహాలుంటే టోల్‌ఫ్రీ నంబరు 18004258599కు ఫోన్ చేయాలి.ఆంధ్రప్రదేశ్‌లో పేద విద్యార్థులకు తీపికబురు.. రూపాయి కూడా ఖర్చు లేకుండా కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్‌లో చదువుకోవచ్చు. ఏపీ ప్రభుత్వం 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి విద్యాహక్కు చట్టం - 2009 కింద విద్యార్థుల ప్రవేశాల కోసం ప్రకటనను విడుదల చేసింది. విద్యాహక్కు చట్టం - 2009 ప్రకారం పేద విద్యార్థులకు ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు కేటాయిస్తారు. ఈ 25శాతం సీట్లలో కూడా.. ఎస్సీలు 10, ఎస్టీలు 4, బీసీ మైనారిటీ ఇతరులకు 6 శాతం సీట్లు కేటాయిస్తారు. అనాథలు, హెచ్‌ఐవీ బాధిత చిన్నారులు 5 సీట్లు కేటాయిస్తారు. అర్హులైన వారు ఈ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ ప్రవేశాలకు సంబంధించి.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలు ఉండాలి. అదే పట్టణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు రూ.1.44 లక్షల వార్షిక ఆదాయం మించకూడదు. జూన్ 2 2020 నుంచి మే 31 2021 మధ్య జన్మించిన వాళ్లు స్టేట్ సిలబస్ పాఠశాలల్లో చేరొచ్చు. 2 ఏప్రిల్ 2020 నుంచి 31 మార్చి 2021 మధ్య జన్మించిన వారు సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ సిలబస్ పాఠశాల్లో చేరేందుకు అర్హులు. అంటే విద్యార్థులకు ఐదేళ్లు నిండాలి అన్నమాట. అర్హులైన విద్యార్థులు.. జనన (బర్త్), కుల (క్యాస్ట్), వార్షిక ఆదాయ (ఇన్‌కమ్) సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 1800 4258 599 టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేశారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఈ నంబర్‌కు కాల్ చేస్తే వివరాలు చెబుతారు.విద్యార్థులు http://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే మీ-సేవ, ఎంఈవో కార్యాలయాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్రస్‌కు సంబంధించి..



తెల్లరేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ కనెక్షన్, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లను తీసుకుంటారు. ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మార్చి 25న లాటరీ విధానంలో విద్యార్థుల్ని ఎంపిక చేస్తారు. ఏప్రిల్ 13 నుంచి 23 వరకూ విద్యార్థి తల్లిదండ్రులకు స్కూల్స్‌లో ప్రవేశాలకు సంబంధించిన సమాచారం పంపుతారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ లాటరీలో సీటు వచ్చిన తర్వాత ఎవరైనా విద్యార్థిని చేర్చుకోకపోయినా, ఇబ్బంది పెట్టినా అధికారులకు ఫిర్యాదు చేయెుచ్చు. ఈ ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో సీటు పొందిన విద్యార్థుల తరఫున ప్రభుత్వం ఫీజ్ చెల్లిస్తుంది. '25న మొదటి విడత సీట్ల కేటాయిస్తారు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 7 వరకు ప్రవేశాల ధ్రువీకరణ. ఏప్రిల్ 12న రెండో విడత సీట్ల కేటాయింపు. ఏప్రిల్ 13 నుంచి 23 వరకు పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధ్రువీకరణ' ఉంటుంది అంటున్నారు.

# Dubai, Abu Dhabi Attacks: How Safe Is India?



It is already known that the Middle Eastern countries of Iran and United Arab Emirates have entered a war situation. Discussion crucial topic regarding the safety arrangements regarding the Indian military and let us have a look into the same.Recent missile and drone attacks reported in cities like Dubai, Doha, and Abu Dhabi have raised concerns about regional security in the Middle East. These incidents are largely linked to ongoing geopolitical tensions and conflicts in that region. However, India's security environment and military preparedness present a different picture.India has built one of the strongest and most capable armed forces in the world. The Indian military operates with advanced missile systems, a strong air force, and a well equipped navy that protects its vast coastline.The country has also developed a robust air defense network that includes radar surveillance, interceptor missiles, and early warning systems designed to detect and neutralize incoming threats.During periods of tension with Pakistan, including sensitive military operations, no missile has been able to strike major Indian cities like Delhi.This reflects not just luck, but a combination of strategic deterrence, strong intelligence networks, and military readiness. India's nuclear deterrence policy also plays a major role in preventing large scale attacks, as it acts as a powerful warning against escalation.While no nation can claim to be completely risk free, India's layered defense systems, technological advancements, and disciplined armed forces ensure a high level of national security. Compared to many conflict prone regions, India remains relatively secure due to its military strength and preparedness.

# Iran Strikes multiple locations in Dubai: What is happening?



It is already known that the middle Eastern countries have been facing a very peculiar situation due to the prevailing work conditions.On Saturday, February 28, 2026, Iran launched missile and drone strikes across the Gulf region in retaliation for recent US and Israeli attacks on Iranian territory. The wave of strikes hit several countries, including the United Arab Emirates, where explosions were heard over Dubai and Abu Dhabi.The UAE's air defence systems worked hard to intercept the incoming missiles and drones, and most were shot down before they hit ground. Despite this, missile debris fell in parts of Abu Dhabi and Dubai, and at least one person was killed by falling fragments in the capital. Residents in Dubai reported loud blasts and alarms, with many people taking shelter or running for cover. The UAE government temporarily closed airspace and advised people to stay safe indoors.The strikes came as part of a broader escalation in the Middle East, with Iran targeting military bases where US forces are stationed in several Gulf countries. Governments in the region are urging calm and pushing for diplomatic solutions, even as tensions remain high.The situation is evolving, and authorities continue to monitor security across the Gulf. More updates are expected later today.

# Why Gold and Silver Prices Going Up During War?



It is already known that the prevailing situation between Iran and the United Arab Emirates is witnessing an extreme distress. However, the latest development are suggesting that the prices of gold and silver are continuing to go even during this war situation.Global tensions in the Gulf region have once again pushed gold and silver prices sharply higher in the domestic market. Investors are rushing towards safe haven assets amid fears of instability, leading to a sudden spike in precious metal rates.In just one day, silver prices witnessed a massive jump. The price of one kilogram of silver increased by Rs. 25,000, crossing the significant Rs. 3 lakh mark. In the market today, silver is being traded at Rs. 3,20,000 per kilogram. This sharp rise has surprised traders as well as buyers.Gold prices have also recorded a strong surge. The price of gold went up by Rs. 4,000 in a single day. At present, 24 carat gold is priced at Rs. 1,68,710 for 10 grams. Meanwhile, 22 carat gold is being sold at Rs. 1,54,650 for 10 grams.Market analysts say that geopolitical tensions and uncertainty in global markets are the main reasons behind this sudden increase. Whenever there is conflict or war like situation, investors prefer gold and silver as safe investment options. If tensions continue, prices may remain volatile in the coming days, creating concern among buyers and traders alike.

# Khamenei Killed By US: Protests Erupt In India?



It has been officially confirmed by the President of United States Donald Trump, that the Supreme leader of Iran Khamenei has been killed. Iranian state media has officially confirmed the death of Ayatollah Ali Khamenei, stating that he was killed in a joint air strike allegedly carried out by the United States and Israel.The announcement was made in an emotional broadcast on state television, where anchors broke down in tears while describing his death as "martyrdom." The channel claimed Khamenei was performing his official duties when the strike targeted his compound in Tehran.Iranian authorities blamed Washington and Tel Aviv for what they called a "cowardly assassination" and warned that revenge would follow. A forty day national mourning period has been declared across Iran.The news triggered strong reactions beyond Iran's borders. In Jammu and Kashmir, several protests were reported in areas such as Srinagar, Sonawari and Bandipora. Demonstrators, many from the Shia community, gathered on the streets carrying portraits of Khamenei and raising slogans against the United States and Israel.Protesters described the killing as a brutal attack and expressed solidarity with Iran. Local religious leaders appealed for calm, urging people to maintain peace despite heightened emotions.Khamenei's death marks a major turning point in Middle Eastern politics and could significantly reshape Iran's leadership structure. At the same time, the protests in Kashmir underline the deep religious and ideological connections that extend far beyond Iran's borders.

# Another Day, Another Shock To Indian F1 OPT Applicants!




The kind of radical decisions that are being taken by the United States, immigration and administrative authorities is becoming a topic of discussion all over. A recent update has created confusion among international students in the United States who are on F1 OPT. The United States Citizenship and Immigration Services has changed the wording on OPT receipt notices. Earlier, when students applied for an OPT or STEM OPT extension on time, they were allowed to continue working for up to 180 days while waiting for approval. The receipt notice acted as proof that they could keep working during this period.Now, the new receipt notice clearly says that it cannot be used as proof of work authorization. This has made many students worried that they may not be allowed to work while their extension application is still pending.This change is connected to new rules introduced by the Department of Homeland Security in late 2025. Under the updated policy, automatic work extensions are no longer available for many categories of work permits.Because of this, students who file their OPT extension after the new rule date may not get the 180 day automatic work benefit.Students are advised to carefully check their application filing date. It is also important to speak with their university international office or an immigration lawyer before continuing work based only on a receipt notice.

# Royalty In Crisis: UAE Paying Hotel Bills Of Victims?




It is already known the tensions are prevailing in the Middle East due to the ongoing war situation as Iran has started to bomb several areas across the UAE. In this context, several crucial air travel pockets of Dubai and Abu Dhabi, have come under serious pressure due to the recent incidents.But even in this hour of crisis, it is being established that the UAE administration is doing something extraordinary for the victims who are stuck in their region.Recent developments in the United Arab Emirates say that the authorities are stepping in to support passengers stranded due to major disruptions in air travel caused by escalating regional tensions and temporary airspace closures.With flights cancelled or delayed and thousands of international travellers unable to depart, the UAE government has taken steps to ease their difficulties.According to official statements, the General Civil Aviation Authority (GCAA) has activated emergency aviation plans that include covering the costs of accommodation, meals and refreshments for affected passengers.Temporary lodging arrangements have been organised in transit hubs like Dubai, Abu Dhabi and Sharjah, ensuring those stuck have a place to stay and essential services while they wait for flights to resume.Around 20,200 passengers have been assisted so far with hotel stays, meals and help with rebooking. Authorities are also working with national carriers and airports to reroute flights, speed up schedule adjustments and manage passenger movement smoothly despite the ongoing situation.Additionally, the Abu Dhabi Department of Culture and Tourism has directed hotels to extend stays for guests who cannot travel, with extended accommodation costs to be covered by the department. These measures are part of a broader effort to support travellers impacted by the current disruptions in the region's skies.

## Crisis In Dubai, Abu Dhabi: What's The Way Out For Indians?

The situation in the Middle East is deteriorating every hour as Iran has launched a full scale attack against the Arab countries. This has resulted in a petrifying situation with several thousands of Indian nationals stuck at United Arab Emirates airports.The ongoing Iran and Israel war has created massive travel disruption across the Middle East, leaving thousands of Indians stranded at airports in India and abroad.As tensions escalated with missile and drone attacks, several countries in the region temporarily closed their airspace. This directly affected major transit hubs such as Dubai, Abu Dhabi, Doha and other Gulf cities that many Indian passengers use for connecting flights.Hundreds of international flights were cancelled or diverted at the last minute. In India, airports in Delhi, Mumbai, Hyderabad and other major cities witnessed chaos as passengers were informed about sudden cancellations.Many travelers heading to the United States, Europe and Gulf countries were left waiting inside terminals for hours without clear information.Reports suggest that thousands of Indians, including students, workers and tourists, are stuck in transit locations or conflict affected areas. A significant number of Indian students studying in Iran are also said to be stranded due to safety concerns and suspended flight operations.

# Mass Shooting In Texas, USA!




It is already known that the world is observing an extremely tense situation as United States has partnered with Israel in the attack against Iran. A deadly mass shooting early on Sunday in Austin, Texas, left at least three people dead and 14 others injured in one of the worst acts of violence in the city's recent history.The attack unfolded shortly before 2 a.m. outside Buford's Backyard Beer Garden, a popular bar on West Sixth Street in the downtown entertainment district, a crowded area near the University of Texas-Austin.Police say the gunman fired from his vehicle and then on foot, striking patrons and pedestrians before officers shot and killed him at the scene. Three of the wounded are reported in critical condition at local hospitals.Law enforcement agencies, including the FBI's Joint Terrorism Task Force, have joined the investigation amid indications the suspect may have links to terrorism, though authorities have not yet confirmed a motive or identified any specific group involvement.Officials are reviewing evidence recovered at the scene, with federal agents exploring a potential nexus to terrorism as part of the inquiry.The shooting has reignited national debates over public safety as the United States continues to grapple with frequent mass shootings. In a separate incident in Cincinnati, Ohio, another nightclub disturbance left nine injured around the same time, though not classified as life-threatening.The Austin community and local leaders have mourned the victims and praised the rapid response of police and emergency crews, saying quicker intervention likely prevented more casualties.

# India Qualify For T20 World Cup Semis




Crucial segment of the ongoing T20 World Cup has been completed as India won the game against West Indies and officially qualified for the semifinal against England.India have clinched a spot in the ICC Men's T20 World Cup 2026 semi-finals after a thrilling performance in the Super Eight stage. In a high-stakes encounter at Eden Gardens, Kolkata, the Men in Blue secured a dramatic five-wicket victory over West Indies, sealing the final semi-final berth alongside South Africa, New Zealand and England.The match was set up by India's dominant Super Eight campaign, including a huge 72-run win over Zimbabwe in Chennai, which kept their hopes alive after an earlier loss to South Africa.In the crucial clash against West Indies, Sanju Samson was the standout performer. His unbeaten 97 guided India to chase down a formidable target of 196 with four balls to spare, turning the game in India's favour and sparking celebrations among fans and pundits alike.This qualification continues India's strong tradition in T20 World Cups and sets up an enticing semi-final against England in Mumbai, a matchup that has produced dramatic encounters in recent editions.Team India's momentum and fearless approach, especially under pressure, have been highlighted as key factors in their progress in this tournament.With title defence hopes still alive, India now turn their focus to the knockout stages, aiming to go one step further and lift the T20 World Cup on home soil.


# All Potential Iran Leaders Killed: President Trump Says!




It is already known that Iran is finding itself in the middle of a global crisis after United States and Israel have launched an attack against the supreme leadership of the country. The main leader Khamenei has been killed already and now there's a new report.US President Donald Trump has claimed that recent American military strikes on Iran killed several top leaders, including potential successors to the country's leadership. Speaking after the joint US and Israeli operation, Trump described the strikes as very successful and said they had significantly weakened Iran's command structure.Trump stated that key decision makers were eliminated in the operation and suggested that Iran's future leadership options had been severely reduced. While he did not publicly name the individuals who were targeted, he said the strikes had removed figures who could have stepped into top positions. He also indicated that the developments could create major political changes inside Iran.The strikes reportedly targeted high level military and political officials during an intense phase of the ongoing conflict. According to US officials, the operation focused on strategic command centers and leadership networks. However, independent verification of all the casualties is still limited.Under Iran's system, the Assembly of Experts is responsible for selecting the Supreme Leader. With multiple senior figures reportedly killed, questions are now being raised about how Iran's leadership transition will unfold amid rising tensions in the region.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# నాడు సంజూపై ఎటకారం.. నేడు తల వంచి సెల్యూట్!



ఎవరికైనా సరే.. ఓ రోజు వస్తుంది... ఆరోజున తనపై పూలవర్షం కురుస్తుంది... అది ఇదే. జట్టు నుంచి తీసేస్తారు.. మళ్లీ అవకాశం ఇస్తారు... మొత్తంగా తనతో మ్యూజికల్ ఛైర్ ఆడుకుంటారు. కానీ ఈరోజు...ఎందరికో సమాధానం చెప్పాడు అతను. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. అందుకు టీమిండియా విధ్వంసకర ఓపెనర్ సంజూ శాంసనే ఓ పెద్ద ఉదాహరణ.భారత జట్టుకు భారమని ఛీ కొట్టినోడే.. ఒంటి చేత్తో టీమిండియాను సెమీఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఇతర తోపులు అభిషేక్, ఇషాన్, తిలక్, హార్దిక్, సూర్యకుమార్ యాదవ్ అందరూ కట్టకట్టుకొని విఫలమైన వేళ.. తానొక్కడే నిలబడి చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. ఆశామాషీ ఇన్నింగ్స్ కాదిది.. జీవితానికి సరిపోయే ఆట ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌ను యావత్ క్రికెట్ ప్రపంచం చానా ఏళ్లు గుర్తుంచుకుంటుంది.వెస్టిండీస్‌తో ఆదివారం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లాంటి సూపర్-8 పోరులో సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చాడు. ఆఖరి ఓవర్‌లో వరుసగా 6, 4 బాది భారత విజయాన్ని లాంఛనం చేసిన సంజూ.. తనదైన స్టైల్‌లో సంబరాలు చేసుకున్నాడు. మోకళ్లపై కూర్చొని దేవుడికి ప్రార్థన చేశాడు. పెవిలియన్ వైపు నడుస్తున్న అతనికి కెప్టెన్ సూర్య..టోపీ తీసి తలవంచి గౌరవ వందనం చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.ఎందుకంటే ఇదే సూర్య.. సంజూ శాంసన్‌పై ఎటకారం చేశాడు. టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందు సంజూ శాంసన్‌ను తుది జట్టులో ఆడిస్తారా? అని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఎటకారంగా సమాధానమిచ్చాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ ఎవరి స్థానాల్లో సంజూను ఆడించాలి? అని తక్కువ చేసి మాట్లాడాడు. కానీ అదే సూర్య.. నేడు సంజూకు తల వంచి గౌరవ వందనం చేశాడు. ఎవరికైనా సరే.. ఓ రోజు వస్తుంది...ఈ రోజు సంజూ శాంసన్‌దే.అన్నట్లు.. ఎవరి కోసం అయితే సూర్య విర్రవీగాడో.. వారిని రక్షించేందుకు అతనికి మళ్లీ సంజూ శాంసనే దిక్కయ్యాడు. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ఇద్దరు లెఫ్టార్మ్ బ్యాటర్లు కావడంతో ప్రత్యర్థి జట్లు తొలి ఓవర్ నుంచే ఆఫ్ స్పిన్నర్‌తో బౌలింగ్ చేయించి ఇబ్బంది పెడుతున్నాయి. లెఫ్టార్మ్ బ్యాటర్లకు ఆఫ్ స్పిన్నర్లను ఎదుర్కోవడం కష్టం. అంతేకాకుండా ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలకు ఆఫ్ స్పిన్నర్ల బలహీనత ఉంది. దాంతో కుడిచేతి వాటం బ్యాటర్ అయిన సంజూ శాంసన్‌ను ఆడించక తప్పలేదు. చివరకు ఆ సంజూనే టీమిండియాను సెమీఫైనల్ చేర్చాడు.

# ఇన్నింగ్స్ మధ్యలో సంజూ బ్యాట్ ఎత్తికెళ్లిన రింకూ సింగ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా భారత్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన సూపర్-8 పోరులో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. భారత ఇన్నింగ్స్ మధ్యలో సంజూ శాంసన్ బ్యాట్‌ను సంకలో పెట్టుకొని రింకూ సింగ్ ముందుకు కదిలాడు.ఉద్దేశపూర్వకంగా ఇలా చేయకపోయినా.. ఈ ఘటనతో అక్కడ నవ్వులు పూసాయి. తన బ్యాట్ లేదని గ్రహించిన సంజూ శాంసన్.. మైదానం బయటకు వెళ్తున్న రింకూ సింగ్‌ను పిలిచి బ్యాట్ తీసుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.సంజూ శాంసన్ రాకతో తుది జట్టులో చోటు కోల్పోయిన రింకూ సింగ్.. వాటర్ బాయ్‌గా మారాడు. వెస్టిండీస్‌తో డూ ఆర్ డై మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్‌తో కలిసి భారత ఆటగాళ్లకు డ్రింక్స్ అందించాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా సంజూ శాంసన్‌కు కూడా రింకూ డ్రింక్స్ ఇచ్చాడు. ఈ సమయంలో సంజూ బ్యాట్‌ను సంకలో పెట్టుకున్న రింకూ సింగ్.. టవల్‌తో పాటు డ్రింక్స్ ఇచ్చాడు.టవల్‌తో చెమటను తుడుచుకున్న సంజూ శాంసన్... కుల్దీప్ ఇచ్చిన డ్రింక్స్ తాగి బ్యాటింగ్‌కు సిద్దమయ్యాడు. కుల్దీప్, రింకూ సింగ్ ముందుకు కదలగా.. బ్యాట్ లేదని గ్రహించిన సంజూ.. రింకూను పిలిచి బ్యాట్ తీసుకున్నాడు. సంజూ చెప్పేవరకు రింకూ సింగ్ కూడా ఈ విషయాన్ని గ్రహించలేదు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్(25 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 40), రోవ్‌మన్ పోవెల్(19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్), జాసన్ హోల్డర్(22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 37 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(2/36) రెండు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు.అనంతరం భారత్19.2 ఓవర్లలో 5 వికెట్లకు 199 పరుగులు చేసి గెలుపొందింది. సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) ఒక్కడే అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. తిలక్ వర్మ(15 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 27) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వెస్టిండీస్ బౌలర్లలో జాసన్ హోల్డర్(2/38), షమార్ జోషెఫ్(2/42) రెండేసి వికెట్లు తీయగా.. అకీల్ హోస్సేన్ ఒక వికెట్ తీసాడు.

# నాని షాకింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్..ది ప్యారడైజ్ లుక్‌తో ఆశ్చర్యపరుస్తున్న నేచురల్ స్టార్..!



నేచురల్ స్టార్ నాని మరోసారి ఇండస్ట్రీ మొత్తం తన వైపు చూసేలా చేశాడు. ఆయన నటిస్తున్న తాజా సినిమా ది ప్యారడైజ్ కోసం నాని చేసిన మేకోవర్ ఇప్పుడు టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఇటీవల నాని జిమ్‌లో తీసుకున్న కొత్త ఫోటోలు విడుదల చేయగా..అవి సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.ఈ సినిమాలో నాని పూర్తిగా భిన్నంగా కనిపించబోతున్నాడు. ఇప్పటివరకు ప్రేక్షకులు చూసిన నానికి..ఈ సినిమాలో కనిపించే నానికి చాలా తేడా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపింది. కండలు తిరిగిన శరీరం, రగ్డ్ లుక్‌తో ఆయన అందరినీ ఆశ్చర్యపరచబోతున్నారని ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చూస్తే ఇప్పటికే అర్థమయిపోయి ఉంటుంది.ఈ లుక్ కోసం నాని ప్రొఫెషనల్ ట్రైనర్‌ను తీసుకుని, కఠినమైన వ్యాయామాలు చేశాడంట. అంతేకాదు, తన ఆహార నియమాలను కూడా పూర్తిగా మార్చుకున్నారు. రోజూ గంటల కొద్దీ జిమ్‌లో వర్కౌట్ చేసి, శరీరాన్ని ఈ స్థాయికి తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సైతం ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.ఈ మేకోవర్ వెనుక ప్రధాన కారణం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల. ఆయన రాసిన పవర్ ఫుల్ కథకు, పాత్రకు దృఢమైన శారీరక రూపం అవసరమని భావించారు. గతంలో వీరిద్దరూ కలిసి చేసిన దసరా మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు ఆ సినిమాకన్నా పెద్ద స్థాయిలో..మరింత పవర్ ఫుల్ పాత్రతో 'ది ప్యారడైజ్' తెరకెక్కుతోంది.ఇటీవల విడుదలైన "ఆయా షేర్" అనే పాటలో నాని కొత్త రూపం కొంత కనిపించింది. ఆ పాటలో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. ఈ సినిమాలో నాని చేస్తున్న 'జడాల్' పాత్ర సాధారణ యాక్షన్ పాత్ర కాదు. ఇది ప్రేక్షకులను ఆశ్చర్యానికి, షాక్‌కు గురి చేసేలా ఉంటుందని సమాచారం.ఈ సినిమాకు సంగీతం అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. ఆయన ఇచ్చిన ఎనర్జిటిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. 'ది ప్యారడైజ్' 21 ఆగస్టు 2026న ఇండియా సహా అంతర్జాతీయ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది. ఈ మేకోవర్‌తో నాని మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచడం ఖాయం.

# ఓ స్త్రీ రేపు రా.. ఈరోజే తడిసిపోయిందిగా!



మెగా డాటర్ నిహారిక కొణిదెల తన సొంత బ్యానర్ -పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్- పై నిర్మిస్తున్న తాజా చిత్రం -రాకాస- టీజర్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. గ్రిప్పింగ్ మూవీ టీజర్ రక్తి కట్టిస్తోంది. కథానాయకుడిలోని ఈజ్ కామెడీ సెన్స్ తో పాటు, థ్రిల్లింగ్ హారర్ ఎలిమెంట్స్ గగుర్పాటుకు గురి చేస్తున్నాయి..ఇతర హారర్ సినిమాల తరహాలోనే ఒక పాడుబడిన బూత్ బంగ్లా లేదా పాత కోటలోకి వెళ్లాక పరిణామాలు భయోత్పాతం సృష్టిస్తున్నాయి.ముఖ్యంగా ఇందులో నటించిన కథానాయకుడి పాత్ర ఆసక్తికరం. -ఓ స్త్రీ రేపు రా..- అంటూ టీజర్ చివరిలో ట్విస్ట్ ఊహించని గగుర్పాటు. ఆ స్త్రీ రేపు వస్తుందో లేదో కానీ ఈరోజే తడిసిపోతుంది..! అనేంతగా టీజర్ రక్తి కట్టించింది. ఇందులో ఆసక్తికరమైన డైలాగ్స్ , విజువల్స్ చూస్తుంటే, ఈ సినిమా హారర్ కామెడీ జోనర్‌లో ఒక కొత్త ట్రెండ్ సెట్ చేసేలా కనిపిస్తోంది. గ్రిప్పింగ్‌గా సాగుతున్న ఈ టీజర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తూ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.ఈ సినిమాలో కథానాయకుడు సంగీత్ శోభన్ తనదైన ఈజ్, కామెడీ సెన్స్‌తో ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా -మిస్టర్ వీరు ఫ్రమ్ ది యుఎస్ ఏ- అంటూ ఆయన పండించిన వినోదం ఒకవైపు నవ్వులు పూయిస్తుంటే, మరోవైపు గగుర్పాటుకు గురిచేసే హారర్ ఎలిమెంట్స్ థ్రిల్లింగ్‌గా ఉన్నాయి. సాధారణ హారర్ సినిమాల తరహాలోనే ఒక పాడుబడిన బూత్ బంగ్లా లేదా పాత కోటలోకి ప్రవేశించిన తర్వాత ఎదురయ్యే పరిణామాలు భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. ఈ చిత్రంలోని -వీరు- పాత్ర చుట్టూ అల్లిన కథనం చాలా ఆసక్తికరంగా మలినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది.నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ భన్సాల్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పణలో నిర్మించిన ఈ చిత్రం టెక్నికల్ వాల్యూస్ పరంగా చాలా గ్రాండ్‌గా కనిపిస్తోంది. మానస శర్మ దర్శకత్వ ప్రతిభ, అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం హారర్ మూడ్‌ని పర్ఫెక్ట్‌గా సెట్ చేశాయి. ఏప్రిల్ 3 విడుదల కాబోతున్న ఈ సినిమా.. వేసవి సెలవుల్లో బాక్సాఫీస్ వద్ద పెద్ద హిట్ అవుతుందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు.నటీనటుల విషయానికి వస్తే, సంగీత్ శోభన్ సరసన నయన్ సారిక నటిస్తుండగా, వెన్నెల కిషోర్, గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి వంటి హేమాహేమీలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇంతటి భారీ స్టార్ కాస్టింగ్ ఉండటం సినిమాకు మరో పెద్ద ఎసెట్.మొత్తానికి, ఒక పక్కా ఎంటర్టైనింగ్ రైడ్‌గా రానున్న -రాకాస- ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని, భయాన్ని సమాన పాళ్లలో అందించేలా కనిపిస్తోంది. ఏప్రిల్ లో -రాకాస- సృష్టించే హంగామా చూడటానికి మెగా అభిమానులు, సినీ ప్రియులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

# పొట్టి డ్రెస్‌లో స్టైలిష్ శ్రీలీల



'పెళ్లి సందడి' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న హీరోయిన్ కావడంతో టాలీవుడ్‌లో ఈమెకు పెద్దగా ఆఫర్లు రావేమో అనే అనుమానం ను కొందరు వ్యక్తం చేశారు. కానీ ఈ అమ్మడు టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకుంది. మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమాలో నటించడం ద్వారా ఈ అమ్మడు టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్ జాబితాలో చేరి పోయింది. ఇక పుష్ప 2 లో ఈమె చేసిన ఐటెం సాంగ్ కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపును సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లోనే కాకుండా ఇప్పుడు బాలీవుడ్, కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్న కారణంగా ఈమె పాన్ ఇండియా హీరోయిన్ గా మారింది. సోషల్ మీడియాలోనూ ఈమె సందడి భారీ ఎత్తున ఉంటుంది అనే విషయం తెల్సిందే.హీరోయిన్‌గా శ్రీలీల వరుస సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. ఈ ఏడాదిలో శ్రీలీల మొదటగా పవన్ కళ్యాణ్‌తో నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నెలలోనే ఆ సినిమా విడుదల కాబోతుంది. గత ఏడాది మూడు సినిమాలతో వచ్చిన శ్రీలీల ఈ ఏడాది మూడు నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా ఈమె ఈ ఏడాది స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్‌లోనూ కనిపించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. మోడలింగ్ పై ఆసక్తితో శ్రీలీల రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీలీల ఈ మధ్య కాలంలో మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోందని అభిమానులు, సోషల్ మీడియా ఫాలోవర్స్ అంటున్నారు.ఇటీవల జరిగిన మిలన్ ఫ్యాషన్ వీక్‌లో శ్రీలీల పాల్గొనడం జరిగింది. ఆ సమయంలో తీసిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒనిట్సుకా టైగర్ బ్రాండ్‌కు సంబంధించిన కవర్ పేజీపై శ్రీలీల కనిపించి సర్‌ప్రైజ్ చేసింది. సాధారణంగా సౌత్ హీరోయిన్స్ ఇండియన్ కంపెనీలకు మాత్రమే బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. కానీ శ్రీలీల ఇలా అంతర్జాతీయ స్థాయి కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమెకు ఉన్న అందం, ఆమె యొక్క ప్రతిభ కారణంగానే ఇలా అంతర్జాతీయ స్థాయి బ్రాండ్‌కి అంబాసిడర్‌గా వ్యవహరించే అవకాశం దక్కిందని ఆమె ఫ్యాన్స్ సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, ఆమె ఫోటోలకు ఫోజ్ ఇచ్చే విధానం సైతం ఆకట్టుకునే విధానం ఉంటుందని పలువురు అంటూ ఉంటారు.మిలన్ వీధుల్లో శ్రీలీల ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఆకట్టుకుంది. పొట్టి డ్రెస్‌లోనూ శ్రీలీల చాలా ముద్దుగా అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వీధుల్లో చక్కర్లు కొడుతూ ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా శ్రీలీల సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సన్నగా నాజూకుగా ఉండే శ్రీలీల సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి అందమైన, స్టైలిష్ ఫోటో షూట్స్ ను షేర్ చేయడం ద్వారా అభిమానులకు కన్నుల విందు చేస్తుంది. శ్రీలీల ప్రస్తుతం హిందీలో అనురాగ్ బసు సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాలోని ఈమె నటనకు మంచి ప్రశంసలు దక్కుతాయని ఆయన అంటున్నాడు. అంతే కాకుండా ఆ సినిమాతో బాలీవుడ్‌లో శ్రీలీల మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇక తమిళ్ లో ఏకంగా ధనుష్ హీరోగా రూపొందుతున్న ఒక సినిమాలో ఈ అమ్మడు నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ ఏడాదిలోనే ఈ సినిమాలన్నీ విడుదల కానున్నాయి. కొత్తగా మరికొన్ని చర్చల దశలో ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM